# CLCI BIBLE INSTITUTE

**Chrstianpet  NIDUBROLU**

# శరీర కార్యములు

ἔργα τῆς σαρκός

## WORKS OF THE FLESH

**by - Rev. David Koenig**

ఆత్మకు విరోధమైన శరీరేచ్ఛల గురించి అపో. పౌలు గలతీ 5:17 లో వివరిస్తున్నాడు. ఆతరువాత వచనాలు

19-21 శరీర కార్యముల పట్టికను వ్రాశాడు. ఈ శరీర కార్యములను ఒక్కొక్కదానిని వివరించి గ్రీకు పదములను తీసుకొని దాని గురించి వివరించు లేఖన భాగములను చూద్దాం.




19 - 21 వ వచనము

πορνεια **Adultery** ***Harlotry*** **(including *adultery* and *incest*); figuratively *idolatry:* - fornication**

జారత్వము - ఉదా: దావీదు బత్షెబతో ఉండుట - 2 సమూయేలు 11:1-5

2Sa 11:1 వసంతకాలమున రాజులు యుద్ధమునకు బయలుదేరు సమయమున దావీదు యోవాబును అతనివారిని ఇశ్రాయేలీయులనందరిని పంపగా వారు అమ్మోనీయులను సంహరించి రబ్బా పట్టణమును ముట్టడివేసిరి; అయితే దావీదు యెరూషలేమునందు నిలిచెను.

2Sa 11:2 ఒకానొక దినమున ప్రొద్దు గ్రుంకువేళ దావీదు పడకమీదనుండి లేచి రాజనగరి మిద్దెమీద నడుచుచు పైనుండి చూచుచుండగా స్నానముచేయు ఒక స్త్రీ కనబడెను.

2Sa 11:3 ఆమె బహు సౌందర్యవతియై యుండుట చూచి దావీదు దాని సమాచారము తెలిసికొనుటకై యొక దూతను పంపెను, అతడు వచ్చి ఆమె ఏలీయాము కుమార్తెయు హిత్తీయుడగు ఊరియాకు భార్యయునైన బత్షెబ అని తెలియజేయగా

2Sa 11:4 దావీదు దూతలచేత ఆమెనుపిలువనంపెను. ఆమె అతని యొద్దకు రాగా అతడు ఆమెతో శయనించెను; కలిగిన అపవిత్రత పోగొట్టుకొని ఆమె తన యింటికి మరల వచ్చెను.

# *ακαθαρσια* **Impurity**- **(the quality), physically or morally: - uncleanness.**

అపవిత్రత - ఉదా: దీని వ్యతిరేక పదము పవిత్రత ఫిలిప్పీ 4:8

Php 4:8 మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండినయెడల, ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో, వాటిమీద ధ్యానముంచుకొనుడి.

# *ασελγεια* **Licentiousness** **Filthy, lasciviousness, wantonness.**

కాముకత్వము -ఉదా: ప్రతివాడు తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను న్యాయాధిపతులు 17:6, 21:25

Jdg 17:6 ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజులేడు; ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచు వచ్చెను.

Jdg 21:25 ఆ దినములలో ఇశ్రాయేలీయులకు రాజు లేడు; ప్రతి వాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను.

# *ειδωλολατρια* **Idolatry** - ***Image worship*** **(literally or figuratively)**

విగ్రహారాధన - ఉదా: బయలుకు సాగిలపడుట - న్యాయాధిపతులు 2:11

Jdg 2:11 ఇశ్రాయేలీయులు యెహోవా కన్నులయెదుట కీడుచేసి, ఐగుప్తుదేశములోనుండి వారిని రప్పించిన తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించి బయలు దేవతలను పూజించి

## φαρμακεια Sorcery - *Medication* ("pharmacy"), that is, (by extension) *magic* (literal or figurative): - sorcery, witchcraft.

**అభిచారము - ఉదా: గారడీ సీమోను - అ.కా 8:9-11,**

Act 8:8 అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను.

Act 8:9 సీమోను అను ఒక మనుష్యుడు లోగడ ఆ పట్టణములో గారడీచేయుచు, తానెవడో యొక గొప్పవాడని చెప్పుకొనుచు, సమరయ జనులను విభ్రాంతిపరచుచుండెను.

Act 8:10 కొద్దివాడు మొదలుకొని గొప్పవాని మట్టుకు అందరుదేవుని మహాశక్తి యనబడిన వాడు ఇతడే అని చెప్పుకొనుచు అతని లక్ష్యపెట్టిరి.

Act 8:11 అతడు బహుకాలము గారడీలు చేయుచు వారిని విభ్రాంతిపరచినందున వారతని లక్ష్యపెట్టిరి.

**మాంత్రిక విద్యను అభ్యసించు పుస్తకములు - అ.కా 19:19**

Act 19:19 మరియు మాంత్రిక విద్య అభ్యసించినవారు అనేకులు తమ పుస్తకములు తెచ్చి, అందరియెదుట వాటిని కాల్చివేసిరి. వారు లెక్క చూడగా వాటి వెల యేబదివేల వెండి రూకలాయెను.

## εχθραι Enmity- *Hostility*; by implication a reason for *opposition:* - enmity, hatred.

**ద్వేషము, అసహ్యించుకొనుట - ఉదా: క్రైస్తవుల యెడల సౌలుగా ఉన్న పౌలు యొక్క ద్వేషము - 1 తిమోతి 1:12-13, అ.కా 9:1**

1Ti 1:11 నీతిమంతునికి నియమింపబడలేదని యెవడైనను ఎరిగి, ధర్మానుకూలముగా దానిని ఉపయోగించినయెడల ధర్మశాస్త్రము మేలైనదని మనమెరుగుదుము.

1Ti 1:12 పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను, తన పరిచర్యకు నియమించి నమ్మకమైనవానిగా ఎంచినందుకు,

1Ti 1:13 నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనై యున్నాను. తెలియక అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని.

Act 9:1 సౌలు ఇంకను ప్రభువుయొక్క శిష్యులను బెదరించుటయును హత్యచేయుటయును తనకు ప్రాణాధారమైనట్టు ప్రధానయాజకునియొద్దకు వెళ్లి

## ερις Strife Of uncertain affinity; a *quarrel*, that is, (by implication) *wrangling:* contention, debate, strife, variance.

**కలహము, తగాదాలు, జగడాలుఉదా: కొరింథులోని సంఘము - 1 కొరింథీ 1:11-13**

1Co 1:11 నా సహోదరులారా, మీలో కలహములు కలవని మిమ్మునుగూర్చి క్లోయె యింటివారివలన నాకు
తెలియవచ్చెను.

1Co 1:12 మీలో ఒకడునేను పౌలు వాడను, ఒకడునేను అపొల్లోవాడను, మరియొకడు నేను కేఫావాడను,
ఇంకొకడునేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము.

1Co 1:13 క్రీస్తు విభజింపబడి యున్నాడా? పౌలు మీ కొరకు సిలువ వేయబడెనా? పౌలు నామమున మీరు బాప్తిస్మము
పొందితిరా?

## ζηλος **Jealousy**

**Properly *heat*, that is, (figuratively) "zeal" (in a favorable sense, *ardor*; in an unfavorable one, *jealousy*, as of a husband [figuratively of God], or an enemy, *malice*): - emulation, envy (-ing), fervent mind, indignation, jealousy, zeal.**

**మత్సరములు - ఉదా: యూదులు మత్సరముతో నిండుకొనుట - రోమా 10:1-4, పౌలు మీద యూదుల మత్సరము అ.కా 13:45**

Rom 10:1 సహోదరులారా, ఇశ్రాయేలీయులు రక్షణపొంద వలెనని నా హృదయాభిలాషయు, వారి విషయమై నేను
దేవునికి చేయు ప్రార్థనయునై యున్నవి.

Rom 10:2 వారు దేవుని యందు ఆసక్తిగలవారని వారినిగూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను; అయినను వారి ఆసక్తి
జ్ఞానానుసారమైనది కాదు.

Rom 10:3 ఏలయనగా వారు దేవుని నీతినెరుగక తమ స్వనీతిని స్థాపింప బూనుకొనుచు దేవుని నీతికి లోబడలేదు.

Rom 10:4 విశ్వసించు ప్రతివానికి నీతి కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై యున్నాడు.

Act 13:45 యూదులు జనసమూహములను చూచి మత్సరముతో నిండుకొని దూషించుచు, పౌలు చెప్పినవాటికి
అడ్డము చెప్పిరి.

## θυμοι **Anger**

**- *Passion* (as if *breathing* hard): - fierceness, indignation, wrath.**

**క్రోధములు, ఆగ్రహము - ఉదా: ఆగ్రహముతో యేసును కొండపేటునుండి పడద్రోయుటకు ప్రయత్నించుట - లూకా 4:28-29**

Luk 4:28 సమాజమందిరములో ఉన్నవారందరు ఆ మాటలు విని

Luk 4:29 ఆగ్రహముతో నిండుకొని, లేచి ఆయనను పట్టణములో నుండి వెళ్లగొట్టి, ఆయనను తలకిందుగా పడద్రోయ
వలెనని తమ పట్టణము కట్టబడిన కొండపేటువరకు ఆయనను తీసికొని పోయిరి.

## ϵριθϵιαι **Selfishness**

**- Properly *intrigue*, that is, (by implication) *faction:* - contention (-ious), strife.**

**కక్షలు - ఉదా: యూదులు పౌలును చంపుటకు కక్ష కట్టి కుట్రచేయుట అ.కా 23:12-13, యాకోబు 3:14**

Act 23:12 ఈ కుట్రలో చేరినవారు నలుబదిమంది కంటె ఎక్కువ.

Act 23:13 వారు ప్రధానయాజకుల యొద్దకును పెద్దలయొద్దకును వచ్చి మేము పౌలును చంపువరకు ఏమియు రుచి చూడమని గట్టిగ ఒట్టుపెట్టుకొని యున్నాము.

Jas 3:14 అయితే మీ హృదయములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచుకొనినవారైతే అతిశయపడవద్దు, సత్యమునకు విరోధముగా అబద్ధమాడవద్దు.

**δ***ιχοστασιαι* **Dissension** -***Disunion*****, that is, (figuratively)** ***dissension:*** **- division, sedition.**

**భేదములు - ఉదా: భేదముతో అనేకులు యేసును అనుసరింపక వెనుక తీయుట - యోహాను 6:66**

Joh 6:66 అప్పటినుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుకతీసి, మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు.

*αιρεσεις* **Party spirit , Heresies - Properly a** ***choice*****, that is, (specifically) a** ***party*** **or (abstractly)** ***disunion.*** **("heresy" is the Greek word itself.): - sect.**

**విమతములు - ఉదా: తప్పుడు అభిప్రాయములతో విడిపోవుట - 2 పేతురు 2:1**

**2Pe 2:1** మరియు అబద్ధప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధబోధకులుందురు; వీరు తమ్మును కొనిన ప్రభువునుకూడ విసర్జించుచు, తమకుతామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు.

*φθονοι* **Envy - *Ill will* (as *detraction*), that is, *jealousy* (*spite*): - envy.**

**అసూయలు- ఉదా: యేసును వారు అసూయచేత అప్పగించుట - మత్తయి 27:18**

**Mat 27:18** విడుదలచేయవలెనని మీరు కోరుచున్నారు? బరబ్బనా లేక క్రీస్తనబడిన యేసునా? అని వారిని అడిగెను. ఏలయనగా వారు అసూయచేత ఆయనను అప్పగించిరని అతడు ఎరిగి యుండెను

*μεθαι* **Drunkenness - Apparently a primary word; an *intoxicant*, that is, (by implication) *intoxication:* - drunkenness.**

**మత్తతలు - ఉదా: తిండివలన మత్తువలన ఐహికవిచారములవలన మందముగా ఉండుట - లూకా 21:34**

**Luk 21:34** మీ హృదయములు ఒకవేళ తిండివలనను మత్తువలనను ఐహిక విచారములవలనను మందముగా ఉన్నందున ఆ దినము అకస్మాత్తుగా మీ మీదికి ఉరివచ్చినట్టు రాకుండ మీ విషయమై మీరు జాగ్రత్తగా ఉండుడి.

## *κωμοι* **Carousing** **- A *carousal* (as if a *letting loose*): - revelling, rioting.**

**అల్లరితో కూడిన ఆటపాటలు - ఉదా: అంధత్వమునకు తమ్మును తాము అప్పగించుకొనుట 1 పేతురు 4:3**

**1Pe 4:3** మనము పోకిరిచేష్టలు, దురాశలు, మద్య పానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుచుండుటకు గతించినకాలమే చాలును,

## *φοναι* **Revelries** **- Murder, + be slain with, slaughter.**

**నరహత్యలు - ఉదా:- ఆహాబు రాజు నాబోతును చంపించుట 1 రాజులు 21:19**

**1Ki 21:19** నీవు అతని చూచి యీలాగు ప్రకటించుముయెహోవా సెలవిచ్చునదేమనగాదీని స్వాధీన పరచుకొనవలెనని నీవు నాబోతును చంపితివిగదా. యెహోవా సెలవిచ్చునదేమనగాఏ స్థలమందు కుక్కలు నాబోతు రక్తమును నాకెనో ఆ స్థలమందే కుక్కలు నీ రక్తమును నిజముగా నాకునని అతనితో చెప్పెను.